स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
वैभवशाली अतीत - उज्वल भविष्य Glorious Past-Brighter Future

# సుబ్రమణ్యం దవాఖానా

రాజేందర్ జింబో

మావూరి ముందు కుక్కపిల్లలా వాగుంటుంది. అది దాటగానే వూరొస్తుంది. కాస్త ముందుకు వెళ్తే ఎడమవైపు వేణుగోపాల స్వామి గుడివస్తుంది. దాని ప్రక్కనే బొడ్ల గట్టయ్య బంగారు దుకాణం, దాన్ని ఆనుకొని ఓ చిన్న సందు. సందు లోకి కాస్త దూరం వెళ్లగానే ఎడమవైపు ఆంజనేయస్వామి గుడి, ఇంకా కాస్త ముందుకు వెళ్తే సుబ్రమణ్యం దవాఖానా కన్పించేది. ఆ దవాఖానా చిరునామా తెలియని వ్యక్తులు, సుబ్రమణ్యం వైద్యం గురించి తెలియని వ్యక్తులు మా వూర్లోనే కాదు, ఆ చుట్టుప్రక్కల వూర్లో కూడా ఎవరూ లేరు.



నా చిన్నప్పుడు మా వూర్లో వున్నది ఒకే ఒక్క దవాఖానా. మా వూర్లోనే కాదు, మావూరి చుట్టుప్రక్కల వున్న రెండువందల గ్రామాలకి అదే దవాఖాన. డాక్టర్ పేరు సుబ్రమణ్యం. అరవై సంవత్సరాల చరిత్ర వున్న దవాఖానా అది. పేరుకి శ్రీ రాజేశ్వర దవాఖానా. కానీ సుబ్రమణ్యం దవాఖానాగానే ప్రసిద్ధి.

ఆ దవాఖానా మొదట అక్కడ లేదు. మా రాజేశ్వరుని గుడిని ఆనుకుని వుండేది. అంతకు ముందు గుడి ముందు వుండేది. ఇదంతా ఎనభై సంవత్సరాల క్రింది మాట. సుబ్రమణ్యం వైద్యం ఎక్కడ నేర్చుకున్నాడో తెలియదు. అతను పుట్టింది వేములవాడలో కాదు, మహబూబ్‌నగర్ జిల్లాలో. కానీ అతని పూర్వీకులు వేములవాడ వాళ్ళే. అందుకే వాళ్ళ ఇంటిపేరులో వేములవాడ కూడా వుంటుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని రాజుల ముందు తలపాగా వేసి నడవడం ఇష్టం లేక ధిక్కార స్వరంతో వేములవాడకి వచ్చాడు. వేములవాడ ప్రక్కన వున్న సిరిసిల్లలో వాళ్ళ పెదనాయన కొడుకు రామచంద్రం. ఆ కాలంలో అతనొక ప్రసిద్ధి చెందిన న్యాయవాది. ఒంటరిగా వచ్చిన సుబ్రమణ్యం గుడి ముందు దవాఖానా పెట్టి వైద్యం ప్రారంభించాడు. చెట్లు, మూలికలతో అతను చేసే కషాయం చాలా రోగాలకి పనిచేసేది. రోగ నిరోధక శక్తినిచ్చేది.

ఇంట్లో వాళ్ళని ఎదిరించి వచ్చాడని రామచంద్రం అతనికి ఎలాంటి సహాయాన్ని మొదట అందించలేదు. అన్న నుంచి ఎలాంటి సహాయం అందలేదని సుబ్రమణ్యం నిరాశ చెందలేదు. తన వైద్యాన్ని కొనసాగించాడు. ఒకసారి వేములవాడ జాగిర్దారు రాజేశ్వరుని దర్శనానికి వేములవాడకి వచ్చాడు. అతను తీవ్ర అస్వస్థతకి లోనైనాడు. సుబ్రమణ్యం హస్తవాసి తెలిసిన మా వేములవాడ బ్రాహ్మలు జాగిర్దార్‌కి సుబ్రమణ్యం గురించి చెప్పారు. అతన్ని పిలిపించమని జాగిర్దార్ చెప్పాడు. సుబ్రమణ్యం అతనికి వైద్యం చేశాడు. రెండు మందు పొట్లాలు ఇచ్చాడు. జాగిర్దార్ అస్వస్థత మాయమై పోయింది. అతని జ్వరం ఎగిరిపోయింది. అంతే? సుబ్రమణ్యాన్ని వేములవాడ దేవస్థానానికి వైద్యునిగా నియమిస్తూ ఫర్మానా జారీ చేశాడు. అట్లా సుబ్రమణ్యం దేవస్థానం తొలి వైద్యునిగా చేరినాడు. అతని దవాఖానా గుడిసె ఆనుకుని వున్న మహిషాసుర మర్దని ఆలయం ప్రక్కకి మారిపోయింది.

సుబ్రమణ్యం కషాయం ప్రభావమో, గోళీల ప్రభావమో, అతని చేతి గుణమో తెలియదు కానీ ఎంత పెద్ద రోగాలైనా తగ్గిపోయేవి. పేరుకి దేవస్థానం డాక్టర్ గానీ చుట్టుప్రక్కల ఎవరికి వైద్య సహాయం అవసరం ఏర్పడినా కచ్చురం తయారయ్యేది. ఆ కచ్చురంలో సుబ్రమణ్యం బయల్దేరేవాడు. వేములవాడలో ఏ ఇంట్లో ఎవరికి జ్వరం వచ్చినా సుబ్రమణ్యం కషాయం, గోలీ తీసుకోవాల్సిందే. ఎవరింట్లో ఏ శుభకార్యం జరిగినా డాక్టరు గారింటికి ఆ భోజనం రావాల్సిందే.

సుబ్రమణ్యం పేరు ప్రఖ్యాతులు గమనించిన వాళ్ళ అన్న న్యాయవాది రామచంద్ర, సుబ్రమణ్యాన్ని సిరిసిల్లకి పిలిచాడు. కొంత కాలానికి సత్తెమ్మ అన్న అమ్మాయిని చూసి పెళ్ళి చేశాడు. ఎవరికి ఏ వైద్యం చేసినా వాళ్ళు ఏమి ఇచ్చారన్నది ఎప్పుడూ సుబ్రమణ్యం పట్టించుకోలేదు. వాళ్ళకు తోచినవి వాళ్ళు ఇచ్చేవాళ్ళు. కొంతమంది బియ్యం పంపించేవాళ్ళు. కొంతమంది తేనెని ఇచ్చేవాళ్ళు. రాజాగౌడ్ వాళ్ళు ముంజలని పంపించేవాళ్ళు. ఎన్నడూ ఎవరినీ ఏమీ అడుగలేదు. ఆయన ఇంట్లో వివాహం వుందంటే అన్ని సమకూరేవి. ఎవరికీ ఏమి చెప్పాల్సిన పని లేదు. ఎవరికి తోచిన పనిని వాళ్ళు చేసేవాళ్ళు. ఎవరి దగ్గర వున్నవి వాళ్ళు తెచ్చి ఇచ్చేవాళ్ళు. ప్లేగు వ్యాధి మా వేములవాడలో ప్రబలినప్పుడు ధైర్యంగా సుబ్రమణ్యం వైద్యం చేశారు.

కషాయం బట్టీలు రోజూ మరిగేసి ఇంట్లో పెద్దవాళ్ళందరూ గోలీలు చేసేవాళ్ళు. ఇంటి వెనక ఏవో చెట్లని, మొక్కలని పెంచేవాడు. ఆయుర్వేదంతో పాటు, అల్లోపతిని కూడా అతను ఉపయోగించేవాడు. మొట్టమొదటి సారిగా మా వూర్లో సూది మందును ఇచ్చిన డాక్టర్ సుబ్రమణ్యమే. దేవస్థానం పదవీ విరమణ చేసిన తరువాత గుడిదగ్గర్లోనే శ్రీరాజేశ్వర దవాఖానాను పెట్టాడు. ఒక చేతిలో మందుల సంచి మరో చేతిలో అసరాకి కట్టె, ఖద్దరు బట్టలు కట్టి, అరవై దాటిన తరువాత కూడా ఎంతో ఉత్సాహంగా వుండేవాడు. ఊరు బయట అతని ఇల్లు అక్కడి నుంచి దవాఖానాకి వచ్చే దారిలో ఎందరి ఇండ్లల్లోనో వైద్యం చేసేవాడు. దార్లో




स्टेट बैंक ऑफ हैदराबाद
STATE BANK OF HYDERABAD
गौरवशाली अतीत · उज्ज्वल भविष्य Glorious Past-Brighter Future

మామా అని పలకరించే వాళ్ళు కొందరు తాతా అని పలకరించేవాళ్ళు మరికొందరు.

రోగులతోనే కాలం గడిచేది. సాయంత్రం కాస్త సమయం చిక్కితే ఆయన దవాఖానా ముందు చాలామంది పెద్దవాళ్ళు గుమికూడే వాళ్ళు. అక్కడ నేలమీద రెండుచాపలు వేసేవాళ్ళు. ఊరిలోని పెద్ద వాళ్ళు సాయంత్రం అక్కడ కలిసి కూర్చుండి మాట్లాడుకునేవాళ్ళు. జగన్‌మోహన్‌సింగ్, ముకుంద నర్సయ్య, గొర్నేని గోపాలరావు, శీనయ్య పంతులు, శేఖదార్ నరహరి, నూహరి సాంబయ్య లాంటి వాళ్ళు వచ్చి అక్కడ కూర్చునేవాళ్ళు. వివాదాలని పరిష్కరించేవాళ్ళు.

ఆ కాలంలో మా వూరికి వస్తున్న ఒకే ఒక పత్రిక గోరాశాస్త్రి సంపాదకత్వంలో వస్తున్న ఆంధ్రభూమి. పదకొండు ప్రాంతంలో ఆ పత్రిక వచ్చేది. సుబ్రమణ్యం దవాఖానా లివింగ్ రూమ్‌లాగా ఉపయోగపడేది. రాత్రిపూట వయోజనుల కోసం ఓ బడి నడిచేది. శ్రీహరి సార్ ఆ బడి నడిపేవాడు. చదువురాని పెద్దవాళ్ళకి ఆ బడి నడిచేది. ఆ బడి నడపడానికి కారణం సుబ్రమణ్యం. దవాఖానాలో వున్నరోగులు కూడా అక్షరాలు దిద్దుకునేవాళ్ళు. మా వూర్లో హైస్కూల్ రావడానికి గాని, నిర్మాణానికి గాని కారణం సుబ్రమణ్యమే.

ఆ దవాఖానాలో దగ్గు తగ్గడానికి తియ్యని మందుపొట్లాలు వుండేవి. ఆ మందు పొట్లాల కోసం, ఆయన తియ్యటి మాటల కోసం వెళ్తున్న పిల్లలు చాలామంది అక్కడికి వచ్చేవాళ్లు. ఆయనతో మాట్లాడి తాతా అని వెంటపడి దగ్గులేకున్నా ఆ పొట్లాలు తీసుకునేవాళ్లు. కషాయం పోస్తానని ఆయన అనగానే వాళ్ళు అక్కడినుంచి పారిపొయ్యే వాళ్ళు. అప్పుడు నా వయసులో వున్న పిల్లలందరూ ఆయన్ని తాతా అని అనేవాళ్ళు. అలాంటి అవకాశం లేని వ్యక్తిని నేనొక్కడినే. ఎందుకంటే నేను ఆయన తొమ్మిదవ సంతానాన్ని. ఆయన మా బాపు. తాత వయస్సులో వున్నప్పటికీ మా బాపుతో నాకు అంత సన్నిహితం వుండేది కాదు. దూరం వుండేది.

మా రాజేశ్వరుని సేవ గుడి ముందునుంచి ప్రారంభమై నాలుగు ప్రధాన స్థలాల్లో ఆగేది. అందులోని ఓ స్థలం మా బాపు దవాఖానా. అక్కడ సేవ ఓ ఐదు నిముషాలు ఆగేది. దవాఖానా ముందు కూర్చున్న పెద్ద వాళ్ళందరూ దేవున్ని దర్శించుకునే వాళ్ళు. దవాఖానాలో వున్న రోగులు ఆ దేవున్ని దర్శించుకునే వాళ్ళు. మా బాపు రెండు చేతులెత్తి దేవుడికి దండం పెట్టేవాడు. మా ఇంట్లో అందరూ మా రాజేశ్వరుని గుడికి వెళ్ళడం కన్పించేది. కానీ మా బాపు గుడికి వెళ్ళిన సందర్భం నేను చూడలేదు. ఆయనకు అంత సమయం చిక్కేది కాదు. చిక్కిన దాన్ని మా వూరి ప్రజల కోసం రోగుల కోసమే వెచ్చించేవాడు. ఒక్క సేవ వచ్చినప్పుడు తప్ప ఆయన దేవుని కోసం తాపత్రయపడ్డ సందర్భం నాకు కన్పించలేదు.

రాత్రి ఇంటికి వచ్చి భోజనం చేసిన తరువాత కూడా పేషెంట్లు వచ్చేవాళ్లు. చందమామ కథలు కూడా అతన్ని చదువుకోనిచ్చే వాళ్ళు కాదు. డబ్బులు అడగడు అన్నందుకు కాదు, అతను మందిస్తే రోగం తగ్గుతుందన్న నమ్మకంతో వాళ్ళు ఆయన దగ్గరకు వచ్చేవాళ్ళు. మేం భోజనం చేస్తున్నప్పుడు బాపు వస్తున్నాడంటే మా అందరికీ భయంగా వుండేది. కంచం దగ్గర క్రింద ఒక్క మెతుకు కన్పించినా ఆయన వూరుకునేవాడు కాదు. ఒక్క మెతుకు కూడా వృధాగా పోవద్దు అనేవాడు.

ఉదయం స్నానం చేసి రెండు బిస్కట్లు తిని టీ తాగి దవాఖానకి బయల్దేరేవాడు. దేవునికి దండం పెట్టకుండానే బయల్దేరేవాడు. ఈ విషయం మా

## బిజినెస్ మైండ్



సూర్యకాంతమ్మలో వ్యాపార దక్షత వుంది. పాత కార్లు కొని, వాటిని చక్కగా ''మేకప్'' చేయించి, లాభానికి అమ్మేది. స్థలాలు – ఇళ్లు సరసంగా వస్తే కొని వరసొస్తే అమ్మేసేది. మంచి క్వాలిటీ (ముఖ్యంగా విదేశీ సరుకు) మేకప్ సామాగ్రిని సూర్యకాంతం విక్రయించేది. నాటి మేకప్‌మన్‌లు చాలామంది ఆవిడ దగ్గరే కొనుక్కునేవారు. ఇలా గడించేటప్పుడు గడుసుగా నిర్మొహమాటంగా ప్రవర్తించేది. ఇవ్వాలనుకున్నప్పుడు చేతి ఎముకను తీసి పక్కన పెట్టేది.



మద్రాసు ఈస్ట్ అభిరామపురంలో, విశాలమయిన స్థలంలో ఆమె నివాసం. మొదటి అంతస్తులో ఆమె వుండేది. గేటు చప్పుడు కాగానే ఏడెనిమిది బొచ్చుకుక్కలు మేడమీద నుంచి కొంపలు మునిగినట్లు అరుపులు ఆరంభించేవి. యజమానురాలు చిన్న బెత్తంతో, హెడ్మా''స్టారు''లా వాటిని అదిలిస్తే నోరుమూసి తోకలు ఆడిస్తూ నిలబడేవి. అన్నీ ముద్దు ముద్దుగా వుండే వివిధ జాతుల బొచ్చుకుక్కలు. ఇంట్లో పనులకీ పాటలకీ నలుగురైదుగురు మహిళలు హమేషా వుండేవాళ్ళు. వాళ్ళందరినీ కుటుంబ సభ్యులుగానే చూసేదావిడ. తెలుగు వెజిటేరియన్ వంటలు చేయడంలో ఆవిడది చేయి తిరిగిన చెయ్యి. కొత్త కొత్త తెలుగు వంటలు చేసే విధానాన్ని, దినుసులు పాళ్లతో పుస్తకంగా తెలుగువారికి అందించింది. సూర్యకాంతం వంటల పుస్తకం యిప్పటికే బోలెడు ఎడిషన్లు పడింది. ఆమె తాళింపు కమ్మదనం తెలుగునాట ఇప్పటికీ ఘుమఘుమలాడుతూనే ఉంది. జున్ను, విశాఖ విజయనగరం జిల్లాల వాళ్ల పెట్టే పచ్చావకాయ, ఎండావకాయ, కూరు ఆవకాయ – అంటే మామిడికాయలో దినుసులు కూరేసి చేసే ఊరగాయ – ఇవన్నీ తన పర్యవేక్షణలో చేయించి, పది మందికీ పందారం చేయడం ఆమె హాబీ. ''అసలు కంటే వడ్డీ ముద్దురా అబ్బీ!'' అనేదావిడ. షూటింగ్‌కి వచ్చీరాగానే ఆమె అప్పట్లో అయిదువందలు డిమాండ్ చేసేది. చెప్పులు, కళ్లజోడు, విగ్గు తెచ్చుకున్నా, యిస్తారా చస్తారా అని ప్రొడక్షన్ మేనేజర్లని బుర్ర తినేసేది. కాని ఎన్నడూ పారితోషికం కోసం మారాం చేసేది కాదు. మంచి వేషం కావాలి, రోజూ ముఖానికి రంగేసుకోవాలి, కెమెరా ముందు నిలబడి నటించాలి యిదే ఆవిడ కోరిక.

బాపురమణలంటే ఆమెకు ఎనలేని అభిమానం. అన్నపూర్ణ సంస్థనుంచి కొనసాగిన అనుబంధం. ''వాళ్ళు నాకు మంచి వేషాలు యిస్తారు. చిన్నా పెద్దా భేదం లేకుండా యూనిట్‌కి మంచి భోజనం పెడతారు. అంచేత అన్నదాత సుఖీభవ'' అంటూ అస్తమానం బాపురమణలను దీవించేది. బాపురమణలు కొత్త సినిమా కథ గురించిన ఆలోచన రాగానే సూర్యకాంతమ్మ వేషం ఎలా వుండాలనే ఆలోచనతో కథకి శ్రీకారం చుట్టేవాళ్లు. బాలరాజు కథ, అందాల రాముడు, బుద్ధిమంతుడు, ముత్యాలముగ్గు అన్నింటిలోనూ సూర్యకాంతమ్మ ధరించిన పాత్రలు విలక్షణమైనవి. బాపురమణల చిత్రాల్లో ఆమె పాత్రలు రెడీమేడ్ కావు. మేడ్ ఫర్ ఆర్డర్ లాగా ఆమెకోసం సృష్టించినవి.

1912లో పుట్టిన కొవ్వలి లక్ష్మీ నరసింహారావు ''కొవ్వలి''గా ప్రసిద్ధులు. తెలుగువారిలో పఠనాశక్తిని పెంచిన మహనీయుడు. జీవితకాలంలో వెయ్యి నవలలు రాసి ప్రపంచంలోనే ఎవరూ సాధించని ఘనత సాధించారు. ఆయన వెయ్యో నవల ''మంత్రాలయ''ను సూర్యకాంతమ్మకి అంకితం యిచ్చారు. ''సర్వవిధాలా అర్హతలు గల సాహిత్యాభిమానికి నా వెయ్యో నవలను అంకితం యివ్వాలనుకున్నాను. ఆ తల్లి స్వీకరించింది, ధన్యోస్మి!'' అన్నారు కొవ్వలి. ''కృతస్వీకారం సప్త సంతానాలలో ఒకటనీ, పితృదేవతలను తరింపజేయగల మహాకార్యమనీ పెద్దలు చెప్పగా విన్నాను'' అంటూ ఆమె స్వీకరించారు. ఇది జులై 1973 నాటిమాట.



అమ్మ ప్రస్తావించిన సందర్భాలు వున్నాయి. నేను చేస్తున్న పనులు దేవుడికి ఇష్టమైన పనులు. రోగులకి వైద్యం చెయ్యడం దేవున్ని మొక్కడంతో సమానం. బడి కట్టించడం చదువురాని పెద్దవాళ్ళకి చదువు చెప్పించడం దేవుడు ఇష్టపడే పనులు అనేవాడు. ఈ మాటలు మా అమ్మకి అర్థం కాకపొయ్యేవి. ఎందుకంటే ఆమె చదువుకోలేదు. అందుకని మా బాపు మాటల్లోని అంతరార్థం తెలియకపొయ్యేది.

మా బాపుకి ఎనభై ఆరేళ్ళ వయసులో గొంతు నొప్పి వచ్చింది. ఏదైనా తింటే అది లోపలికి పొయ్యేది కాదు. మా రఘుపతన్న దేవస్థానంలో డిప్యుటేషన్‌పై డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. అతను అల్లోపతి డాక్టర్. మా బాపుని హైదరాబాద్ తీసుకుని వెళ్ళాడు. కాన్సర్ లక్షణాలు వున్నాయని తేలింది. రెండు నెలలపాటు హైదరాబాద్‌లో వైద్యం చేయించాడు. ఆ రెండునెలలు మా బాపు దవాఖానా మూతపడింది. వేములవాడకి వచ్చిన నెల తరువాత మా మల్లయ్యతో దవాఖానాని శుభ్రం చేయించాడు. కషాయం బట్టీ పెట్టించాడు. గోలీలు తయారు చేయించడం మొదలెట్టాడు. మళ్ళీ దవాఖానికి వెళ్ళడానికి మా అమ్మ వ్యతిరేకించింది. దవాఖానికి వెళ్ళాల్సిన అవసరం లేదని మా రఘుపతన్న అన్నాడు. అయినా మా బాపు వినలేదు. గుడికి వెళ్ళిన తరువాత దవాఖానాకి వెళ్ళమని కోరింది.

గుడికి నువ్వు పోతావు గదనే. అది చాలు నేను దవాఖానాకి వెళ్తాను అన్నాడు మా బాపు.

నేనప్పుడు ఉస్మానియాలో లా చదువుతున్నాను. మూడు నెలలు మూతబడిన దవాఖానాకి ఎవరొస్తారని నేననుకున్నా. నా అంచనాలన్నీ తారుమారైనాయి. ఎప్పటిలాగా దవాఖానాకి రోగులు వచ్చారు. అదే వైద్యం, అదే నమ్మకం, అదే సేవ.

సంవత్సరం గడిచింది. నా పెళ్ళైంది. నా పెళ్ళప్పుడు కూడా దవాఖానానే ఆయన సర్వస్వం. నా పెళ్ళైన రెండో రోజు గుడికి వెళ్ళడానికి నేనూ మా ఆవిడా సిద్ధమవుతున్నాం. అప్పుడు మా బాపు ఇంట్లోనే వున్నాడు. మా ఆవిడని పిలిచాడు. ఆమె దోసిట్లో రూపాయి బిళ్ళలు పోశాడు.

'శైలజా! గుడిముందు చాలామంది బిచ్చగాళ్ళు వుంటారు. వాళ్ళకి ఈ డబ్బులు పంచు'' అన్నాడు.

నేనూ మా ఆవిడా ఆశ్చర్యపోయాం. దేవునికి ఈ పూజ చేయించు, ఆ పూజ చేయించు, ఆ సేవ చేయండి, అని చెబుతున్నాడనుకున్నాం. అతనేమీ చెప్పలేదు. మా ఆవిడ దోసిట నిండా నాణేలు. ఆయన కోరిక, దేవున్ని దర్శించి ఆయన చెప్పినట్టే చేశాం.

ఆరు నెలలు గడిచాయి. మళ్ళీ మా బాపు ఆరోగ్యం క్షీణించింది. హైదరాబాద్ తీసుకెళ్లాడు మా రఘుపతన్న. ఓ వారం రోజుల తరువాత గుండెనొప్పితో మా బాపు చనిపోయాడు. ఉదయాన్నే మా వేములవాడకి ఆయన్ని తీసుకొచ్చారు. ఆ సమాచారం ఊరు ఊరంతా క్షణంలో తెలిసిపోయింది. అర్ధరాత్రి అనకుండా అపరాత్రి అనకుండా ఎప్పుడూ తెరిచి వుండే మా ఇంటి ద్వారాలు ఇక తెరుచుకునే అవకాశం లేదు. ఏ రాత్రి ఎవరు తలుపు తట్టినా మందుల పెట్టెని తీసుకుని కచేరీలోకి వచ్చే మా బాపు ఇక లేడు. ప్లేగువ్యాధి ప్రబలినా, కలరా వూరు వూరంతా వ్యాపించినా ధైర్యంతో వైద్యం చేసిన మా బాపు లేడు. ఓ శోకమయ వాతావరణంలో మేమున్నాం.

ఊరు వూరంతా వచ్చి మా ఇంటి ముందుంది. అప్పుడు మా అన్నయ్య కొడుకు నా దగ్గరకు వచ్చి ''బాబాయ్! తాతయ్య చనిపోలేదు'' అన్నాడు వాళ్ళందరికీ చూపిస్తూ.

అంత శోకంలో వాడిని గుండెకు హత్తుకున్నాను. చివరిసారి చూడటానికి మా గుడిలోని పూజారులంతా వచ్చారు. గ్రహణం వచ్చిన రోజు తప్ప మూసుకోని మా రాజేశ్వరుని గుడి తలుపులు ఆ రోజు మూసుకున్నాయి. గుడికి తరచుగా వెళ్ళని మా బాపు కోసం రాజేశ్వరుడు గుడి తలుపులు మూసి, పూజారుల రూపంలో మా బాపు పార్థివ శరీరం ముందుకొచ్చారు. ఆ విషయం తెలిసిన మా కన్నుల్లో ఆనందభాష్పాలు. శోకంలో కూడా ఆనందం.

అందుకే నా ప్రయత్నమంతా ఒక్కటే. ఆయనలా నేను పరివర్తనం చెందాలని, ఫలప్రదమైన జీవితం గడపాలని, ఎప్పటికీ ఆయన కేరాఫ్‌లో వుండాలని, అలాంటి సుబ్రమణ్యం దవాఖానా మళ్ళీ మా వేములవాడలో రావాలని నా ఆశ.


